The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)
GOLCONDA PATRIKA.
HYDERABAD, (DN.)

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరిన వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ ఆశ్వీజ బ॥ ౧౨ బుధవారము 26-10-32 { సంచిక ౪౮

కుముదిని

(అవుసూరు వేణుగోపాలరావుగారు)

ఆ యమ్మాయి యందమున, నద్వితీయ మైనది. పూర్వాచార పరాయణాయత్త చిత్తు డగు యా వృద్ధ శాస్త్రికు అమ్మాయి యొక్క చందాలేమి అర్థమైనవి కావు. కావుననే అమ్మాయి వీలగునపుడెల్లను తన సుందర వదనారవింద మున చిరునవ్వు గనపరచుచు కాముకశ్రేణికి మరులు గొలపుచుండెను. ఇటులొకటి రెండు సంవత్సరములు గడచినవి. యిప్పటికి అమ్మాయి పరిపూర్ణ యువతియై జగన్మోహిని యనిపించు కొనియెను.

నాటి పూర్ణిమనిశీథము (కుముదిని) గృహాంతర్భాగమున గల శిలావేదికపై నాసీనయై రాగాలాపన మొనరించుచుండెను. అట్టితరి యా వేదికకు వెనకభాగమునగల యొక యింటినుండి "జయజయగోకులబాల" యనెడు (గ్రామఫోను రికార్డులోని) కీర్తన మృదు మధుర కరవమున మనోహరముగ వినబడుచుండెను. అంత

"ఆహా యీగాన మొనరించు ధన్యాత్ము డెవడో గదా!" యని యా తిన్నెపై గూర్చొన్న యొక ఛాందసాచారియును

"అబ్బే! స్త్రీపురుష గళరవ భేద మింతయైనను గనుగొనలేకుంటిరా" యని కుశాగ్రబుద్ధి యగు మనశాస్త్రిగారును, మొదటి ఛాందసాచారియును స్వేచ్ఛగా నోటికి వచ్చునటుల మాటలాడుకొను చుండిరి. ఇటుల వీర లొండొరులు సంభాషింపు చుండగనే గానరవ మాగిపోయెను. వెంటనే యారవముతో గూడిన మన వక్తల వాక్ప్రవాహము గూడ నిలచిపోయెను. వీరల మౌనముచే యా నిశీథము శాంతియుత మయ్యెను.

౨

ఆ గది విశాలమై విచిత్ర పటములతో చిత్రితమై సవిలాసముగ నుండెను. నిలువుటద్దమున కెదుట కుర్చీపై గూర్చున్న కుముదిని విచార మానసయై తన భావి జీవితమును గురించి చింతల దేలిపోయ సాగెను.

"అయ్యో! నా తలిదండ్రులు యెంతటి క్రూరులు. కన్నులారా గాంచుచు తమ చిన్ని కన్నియగు నన్నెన్నరాని దురవస్థకు పాలు జేసిరి గదా! కాసుల యాశచే దోసమని యైనను దలంచక మోసగించి వినాయకుని పురపించు యొక విదురున కంటగట్టిరి. లబ్ధసంతానుడయ్యును భారమగు పొట్టను లేవనెత్తుట కశక్తుడగు నీ ముసలి నన్నేల పరిణయమున జేపట్ట వలయును అయ్యయ్యో! నా యంద చందములన్నియు నడవిగాసిన వెన్నెలలే యగునా? ఇపు డేమిసేయుదమన్నను, హిందూ ధర్మశాస్త్రము ననుసరించినే నన్నివిధముల నిర్బంధింపబడి యున్నాను. నా దీనాలాపము లాలకించు దివ్యపురుషు లెవరున్నారు! హా! హంవిధీ!" యని కటాలున మొగులు పడిన తరువురీతి కుర్చీకానుకొనియున్న సోఫాపై బడిపోయె.

కాలము మారినకొలది కోరిక లభివృద్ధి యగుట సహజము. పండు వెన్నెలలో బరుండియున్న యొక దీర్ఘ కాయుని మంచము వెనుక "మురళీ" యను మోహనరవ మొకటి వినబడెను. అంత నాతడు మేల్కాంచి "ఎవరువా"రని ప్రశ్నించుచు నటువైపు దిరిగిచూచెను.

ఆహా! పచ్చటిమేనున్నది. పసిమి ఛాయతో మిస మిసలాడు పడుచా కెండ్ల పసుచు నవ్వుచు నిలిచి యుండెను. ఆతనాశ్చర్య డిల్లపోయెను.

"కుముదినీ! ఏలయిచ్చటికి వచ్చితివి?" అంత కుముదిని—

"మురళీ! చూడుము. ఒకమాట చెప్పుచున్నాను. నీవు దానిని నిరాకరింపవు గదా!" యని లజ్జాననయై పలికెను. మురళీ ముఖము నంజలి కాయుచున్నను నవ్వుని పల్వరుస ప్రజ్వరిల్ల విలాసముగ నిటులనియెను.

మంచిది అదియేదియో తెల్పుము నీకోర్కె దీర్చనట్లు కృతజ్ఞుడని యనకముందే

"అదియే మీ ప్రేమైక హృదయము. ఇక నైన నన్ను నిగ్రహింపరా?" యనుచు, మంచముపై గూర్చొనెను. క్షణకాలము వ్యతీతమయ్యెను. మురళి బెదరిన మానసముతో నిటులబలుకరించెను.

నళినీ! (మురళీ తరుచు బిగించునామాంతరము) నీసాహసమునకు నా కచ్చెరువు కలుగుచున్నది. అన్నగా రెరిగిన యతి ప్రమాదము వాటిల్లును సుమా!

కుముదిని:—మీ రనుమానింప వలదు. యని మన నళినీ ముసళు లిద్దరు నిశ్శబ్దముగు యారాత్రి శాంతముగ గడిపివేసిరి.

౩

కమలాకరుని కా లిన్నాళ్లై విన్న గానము నేటివరకును కర్ణపుటములు ప్రతిధ్వనించు చుండెను. ఆ మనోహర గానమాధుర్యమున నళినీ కాంతు డంత కంతకు వివశుడై మోహపరవశు డగుచుండెను. అంత నొకనాడిటుల దలపోయ మొదలిడెను.

,,ఆహా! నాకు గానమువిని పట్టజాలని మోహమున యచటకేగి చూచిన యీ యావని నే మని వర్ణింతును.' యని కొంత తడవు నిమీలిత నేత్రుడై చివర కిటుల కృత నిశ్చయు డాయెను. కానిమ్ము ఏమైన సరే యాక ఒకలేఖనంపి చూచెదనని దలచి పాకెటులోని ఫౌంటెను పేనాతో నీ క్రింది విధముగ యుత్తరము వ్రాసి పంపెను.

ప్రియా!

నాటినుండియు నిన్నసవరతము ప్రేమించు చున్న నా ప్రార్థనమునకైనను నా కనుకూల పరచవా? నా దుర్భర శ్రమను జూచి నీకేల జాలికలుగదని ఈ సర్వ ప్రపంచమున నీ సహవాసమాత్రము గోరి నన్ను నీ స్వామిగ గ్రహింపుము. సుహృదయవు గమ్ము నీ గాఢాలింగన భాగ్యము నాకు గలుగనిమ్ము.

ఇట్లు భవత్కృపాకాంక్షి
కమలాకరుడు.

సంధ్యా సమయము గ్రీష్మ ఋతువగుటచే నెండవేడిమికి దాళజాలను శయ్యాగారములలో నింతవరకు శయనించిన సుకుమార శరీరులిప్పుడిప్పుడే చల్లని గాలికొరకు పచారుజేయుచుండిరి. ఇల్లు వెడలలేని వృద్ధులను, వాకిసరయుటకై వచ్చిన యాగంతకులును యింటి ముంగల యంగణమున గూర్చొని మాటలాడుకొను చుండిరి. ఇటులనే యొక వృద్ధ సంస్థానోద్యోగియు నప్పుడే సుపాహారమున బొట్ట నింపుకొని జేవు జేవుమని పెద్దని త్రేపుల విడచుచు పుక్కిలిగల తమ్ములము నొక్కొక్కసారి నములుచు నడువలేకున్న నెట్టకేలకెటులనో కష్టబడి బొట్టను మోసికొనివచ్చి యింటిముంగలి యీజిచేరు (వాలుకుర్చీ) న బడిపోయెను. నాలుగడుగులే యైనను ఆ గమనాయాసమున మొదగొట్టుచుండ నూ శ్వాసమునకు గుయ్యిమని గానము చేయుచున్న దోమలగుంపు పటాపంచలై పారిపోవు చుండెను. ఆ సమయమున నాతడు నల్లనినంగు పేనుబడిన తన బుర్రమీసములను వేళ్లతో నిమురుకొనుచు నేదియో యోచించుకొను చుండెను. యోచనా పరంపరలలో జిక్కుకొనిన యీ యభినవ వినాయకుడు నే గడియారమును మాత్రము చీటికి మాటికి జూచుకొను చుండెను. అప్పటికి రాత్రి ౯ గంటలైనదని గ్రహించి స్వామి యుత్తమ యీత కేటుల బలుక దొడగెను.

ఆహా! కాలమైనదీస్త్రమున నేమని వగవ వలయును. దేహ ధారుడ్యమేలకుండె అంగనలకెక్క యుండవలెను గదా! యని తనానాను యుత్సాహ మొనర్చుకొంటిని కాని నేటికి దాని పరిణామము దేటతెల్లమయ్యెను. మొదటనుండి యు యీమనుమారి వివాహించు నప్పుడెల్ల నన్నే వగించు కొనుచునే యుండెను. కాని అయమ ప్రవర్తన గురించి తనికివరి కెన్నిదో తడవలు వింటిని. చివరకు బైట పడకున్న వాలు ను ముసలి మనవాడగదా యని నటులలో నంతృప్తిని గలిగించు కుంటిని గాని ఉన్నమున్నవాలు లూడకొని పెడత్రోవలు పట్టుచున్నదని కదుగిగు చున్న యుద్ధ మొన్నలభించిన కమలాకరుని యుత్తర మనే దేలసించుచుండెను. ఏమి యోచించినను కర్తవ్యము దుస్సాధ్యముగా నున్నది. మరి కమలాకరుడో అసాధారణ ప్రజ్ఞా ధురీణుడు నే నేమన్నను స్త్రీ యొడర విచ్ఛేదమగును గాన కానున్నది కాక మానదు' యని యనుకొనుచుండ ,అయ్యా! వంటకములు సిద్ధమైనవి భోజనమునకై లేచెదరా?" యని బిగ్గరగా పాచకుడు బలుకరించెను. అంత యామాటను చెవిసోకి చేయునది బాగుగా విచారించుకొని రాత్రి ౧౧ గంట లగుటచే భోజనము కొరకు లేచిపోయెను.

౪

కమలాకరుడు తన సోయగము జూచిన యెట్టి యువిదయైనను తన వలలో బడక మానదనెడి ధృఢవిశ్వాసముచే కుముదినీ ప్రత్యుత్తరమునకై ప్రతీక్షించు చుండెనుగాని ఉత్తరమంప బడి దినములు గడచి వారములయ్యెను నెలలు జరిగెను. నిరుత్తరమవ్వ ప్రత్యుత్తరమేమియు లేనందున కమలాకరుడు భగ్నమనోరథుడై చేయునదిలేక ఎట్టకేలకొక చోటుగూర్చొని యోచించ మొదలిడెను.

ఇకేమున్నది యిప్పటికాయమ్మ కేవల సత్వగుణప్రధానదగు విరాగిగ నగుపడుచుండెను. మోహాంధృతములగు నూహాపోహాలు చప్పబడిపోయెను కావుననే కమలాకరుడు నాటినుండియు సుహృదయుడై, సదయుడగు సర్వేశ్వరుని సృష్టికౌశలమును గొనియాడుచు మిగతకాలము కీర్తనంతముగ గడపివేసెను. కాని కుముదినీ కాంత కామమునకింతేవరకును అంతము లేకుండెను. ఐనను అగుగుడువండ్లు, అరమోడ్పు కన్నులుగల నూ ముసలి మగని వలన నాతనిస్త్రీయా యమ వ్యామోహ మంతటితో నంతమొందెను. కమలాకరుని పూర్వపు యుత్తరమును కుదించి కలలమున్నొని యాతనికై యత్నించెను. కాని పరమనిస్ప్రియుడగు మ సాత్విక శిఖామణి మానసమింతైనను చలింపకుండెను. కాని యీవిషయమంతయు బట్టబయలై పోయెను. కావుననే యామె చేయునదిలేక జీవచ్ఛవముగ మిగతకాలము గడపెను.

అయ్యయో? వృద్ధవివాహమెంత
పరితాపకరము.

ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

ఈ క్రింద యిచ్చియున్న సంఖ్యలు ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని, నగరము, చదరఘాటు, సరిహద్దు గ్రామములు, సైన్యప్రదేశములు, రెసిడెన్సీ సర్కారు దవాఖానాలు — వీటిలో ఆయా తేదుల అర్ధరాత్రితో అంత్యమగు ౨౪ గంటలకు ప్లేగు తగిలినవారి యొక్కయు ప్లేగువల్ల చచ్చిన వారియొక్క మొత్తములను తెలియజేయును.

	తగిలినవి	చచ్చినవి
౧౮-౧౦-౧౯౩౨	౯౧	౬౮
౧౯-౧౦-౧౯౩౨	౯౨	౬౯
౨౦-౧౦-౧౯౩౨	౯౩	౭౦
౨౧-౧౦-౧౯౩౨	౯౭	[illegible]
౨౨-౧౦-౧౯౩౨	౧౦౦	[illegible]
౨౩-౧౦-౧౯౩౨	౧౧౩	[illegible]

అట్టావా ఒడంబడిక అమెరికావైఖరి

లండను, అక్టోబరు ౨౦:—

మాంచెస్టరులో మెల్లనుగారిని గౌరవించుట కొరకు ఏర్పడిన విందుసందర్భమున ఆయనయిట్లు నుడివెను. "బ్రిటను తనసామ్రాజ్యముచుట్టును సుంకములగోడను పెట్టి ప్రపంచము నంతను ధిక్కరించుచుండ అమెరికా చేతులు మోడ్చుకొని యుండజాలదు.

అటావా ఒడంబడికలు ప్రాపంచిక ఆర్థికమహాసభ జయప్రదమగుటకు కొటంకములు.

ఐరోపామహాసంగ్రామమును సాగించిన ఫలితముగ ప్రస్తుతమందీ ఆర్థికపరిస్థితి యేర్పడెను. అందుచేతనే ఏజాతికి భంగముకలుగజేయను. దాంట్లపై నాగరికము ఆధారపడి యున్నది.

ప్రాపంచిక ఆర్థికసభలో సుంకములరేట్లు మున్నగు విషయములను అమెరికా ప్రవేశపెట్టును ఈవిషయమును పరిష్కరించుటకు అమెరికను కాంగ్రెసుకే అధికారము కలదు. కాన అనవసరముగ సాగని ఆశలను పెట్టుకొనరాదని ముందుగ హెచ్చరించుచున్నాడను.

వర్తకమునకుగల ఆటంకములు అంతరించుటకు ప్రయత్నించుటకంటె వ్యక్తులు తమకు కావలసినవాటిని కొను ... ని హెచ్చించుటకు పూనుకొనుట ఎక్కువ ముఖ్యమైన ... యము. గ్రేటుబ్రిటను అటావా ఒడంబడికలను చేసికొ... లే అమెరికా తనపరిశ్రమలకే ముందుగ సౌకర్యములను క... జేసి ప్రజలు కొనెడిశక్తిని పెంపొందజేయుటకు ప్ర...ను కొనెను. (ఫ్రీ. ప్రె.)

అమెరికాపరిస్థితులు

అమెరికాలో క్రొత్తప్రెసిడెంటును ఎన్నుకొను విషయమున యిప్పుడు అభ్యర్థులు తీవ్రప్రచారము చేయుచున్నారు. ఇప్పటిప్రెసిడెంటుహూవరు. వీరికి ప్రత్యర్థి రూజ్వెల్టుగారు. బెండినిగురించి రిపబ్లికనువారు చేసిన ఆక్షేపణలకు ఉత్తరముగా ప్రభుత్వమువారి చర్యను సమర్థించుచు హూవరుగారు యిట్లు చెప్పిరి. ప్రాపంచికార్థిక మహాసభలో బెండినిగురించిన ప్రశ్నయేదియు విచారణ చర్చించుటకు ఒప్పుకొనిననేగాని అమెరికన్లు అసిస్టు రాజాలరని నేను స్పష్టపరచినాను. ఈ షరతు ఒప్పుకొనబడినది. కావున ఇపుడు అమెరికాతరఫున పోవు డెలిగేట్లలో బెండివిషయమున అవసరపడువారి ప్రతినిధులుకూడా ఉందురు.

రూజ్వెల్టుగారికి ప్రత్యర్థులగు రిపబ్లికన్లు రూజ్వెల్టుగారు కోరలయునను టారిఫు పద్ధతివలన అమెరికారాజ్యపు పనివాండ్రకు చాలా నష్టముకలుగునని భయముపుట్టించుచున్నందుకు రూజ్వెల్టుగారు యీక్రింది ఉత్తరమునొసగిరి.

"అమెరికాదేశపు పనివాండ్రకుందు రక్షణను తీసివేయునట్టి టారిఫుపద్ధతిని నేను అవలంబింపవలెనని కోరుటలేదు లేను." రూజ్వెల్టుగారు తన్ను ఎన్నుకొనువారికిచ్చు వాగ్దానమిది. ప్రెసిడెంటుహూవరుగారు తమచర్యను సమర్థించుకొనుచు తాను చేసినపనులవలన రైతులకెట్లు లాభము కలిగినది యితరులకెట్లు లాభముకల్గినది ఉపన్యాసములలో ప్రకటించుకొనుచున్నారు.

యూరోపుఖండములోని దేశములు అమెరికాకు చెల్లింపవలసినఋణముల యాధారము పునర్నిర్ణయము చేయబడునని తెలియుచున్నది. అయినను అప్పులు క్రొత్తగా చేయబడునను మాటలేదు. డిసెంబరు నెలలో యూరోపుదేశములు చెల్లింపవలసిన వాయిదాలలో మార్పేమియు ఉండదు. ఈవాయిదాలమొత్తము యిప్పుడు ౨౦౦ లక్షల పౌనులు ఇంగ్లాండు ౧౫౦ లక్షలపౌనులను బ్రిటను మాత్రము చెల్లింపవలసియున్నది. ఈఋణమునంతయు తీర్చుటకు కావలసినంతబంగారమును ఇంగ్లండు సిద్ధముగా కూడబెట్టియున్నటుల తెలియుచున్నది

వాన్ప్యాపెనుగారికి హిట్లరుగారి బహిరంగలేఖ

లండను. అక్టోబరు ౨౦;—

హిట్లరుగారు ప్యాపెనుగారికి బహిరంగలేఖను వ్రాయుచు ఇట్లు తెలియచేసిరి. "ప్రస్తుత ప్రభుత్వమే సాగుచో కమ్యూనిజము రాకతప్పదు. ప్రభుత్వమువారి దేశీయ విదేశాంగ ... విధానములు జర్మనీకి భంగకరములై యున్నవి. బ్రిటను జర్మనీ ఇటలీ మరియితర ఎక్కువగా సహకారముతో మెలగవలెను

"విదేశఋణములు మారవలె"

లూథరుగారి ప్రసంగము

బెర్లిన్. అక్టోబరు ౨౦

లోవర సీను క్లబ్బులో రీచిబ్యాంకుకు అధ్యక్షులు లూథరుగారు ఉపన్యసించిరి. వ్యాపార పరిస్థితులనుబట్టి పాయపంటల యోగుమతులను ప్రభుత్వమువారు నిర్ణయించవచ్చినదనియు విదేశములఋణములు మారుచో వారి విదేశఋణముల వడ్డీబాధకూడ తగ్గవచ్చుననియు ...

స్వదేశీ టపాఖానాలు

బొంబాయిప్రజలకు లాభము; సర్కారువారికి నష్టము

బొంబాయి. అక్టోబరు ౨౦

"బొంబాయిరాష్ట్రమున అనేకజిల్లాలలో ... లు ప్రత్యేకముగా టపాశాఖనేర్పరచిరి. ... వలన దొరతనమువారి పోస్టలు డిపార్టుమెంటు ఆదాయము చాల తగ్గిపోయినది. గుజరాతు ... చాలచోట్లకు ఉత్తరములను ప్యాకెట్లను వెదురుబస్సులలో తీసికొనిపోయి బట్వాడా చేయుచున్నారు. దొరతనమువారు టపారేట్లను పెంచినప్పటినుండియు సూరతులో ప్రజలటపా వారు ఇక్కడి భాగంగా పనిచేయుచున్నవారు ఒకఉత్తరమునకు ఒకకానీమాత్రమే చేయుచున్నారు. ఇందువలన ప్రజల టపా వారికి అత్యధికమగు లాభము వచ్చుచున్నది అని యీవినింగు న్యూసుపత్రిక వ్రాసినది తనమువారు టపారేట్లను తగ్గించవలెనని యీపత్రిక ప్రధానవ్యాసమున వ్రాసినది.

హిందూ ముసల్మానుల సమాధాన ప్రయత్నములు

లక్నో ఒడంబడిక ముగిసినతరువాత ... నా షౌకతలీగారు రాజప్రతినిధిగారిని సందర్శించి గాంధిమహాత్ముని విడుదల ... యవసరమైనదనియు, గాంధిమహాత్ముడు లేకుండుటవలన హిందూ ముసల్మానులకు ఒడంబడిక కుదురుట కొంత కష్టముగానున్నదనియు షౌకతలీగారు రాజప్రతినిధిగారికి నచ్చజెప్పినట్లు తెలియుచున్నది.



వాతరో...
పంటినొప్పి,
ప్రస...
దుకాణము...
"ఇండో ...
MT దీని...
బాములకం...
బెంగుళూ...
నొసగిరి,
వర్ధనైనను...

జె. ఫా...

కెమిస్టు అండ్...

Chemists & D...

౧. దొరతనము వారు చేసిన సాంఘిక పరిష్కారమును సిక్కులాహోదింప జాలరుగాన దీనిపై నాధారపడి చట్టము చేయగూడదు. సిక్కుల ఆక్షేపణను దొరతనము వారు లెక్కచేయకుండ యీ సాంఘిక పరిష్కారముపైననే ఆధారపడి క్రొత్త చట్టమును చేయునెడల సిక్కులందరు దానిని తీవ్రముగా నెదుర్కొనవలెను.

౨. సాంఘిక పరిష్కారముగూర్చి ఖాల్సాదర్బారు వారు ప్రతివ్యక్తియొక్క అభిప్రాయమును తెలిసికొనవలెను.

౩. సాంఘిక పరిష్కారము నాక్షేపించుటకు మొదటి సాధనముగా సిక్కులందరును స్వదేశదీక్షను బూనవలెను.

౪. సాంఘిక సమస్యను పరిష్కరించుటకు నాయకులు రౌండుటేబులు మహాసభలను జరుపుచుండుట సంతృప్తికరమేయగును. కాని, అన్ని అల్ప సంఖ్యాక సంఘముల అభిప్రాయములను సరిగా తెలుసుకొనకుండ తొందరపడి యెట్టి నిర్ణయమును చేయగూడదు.

౫. ఇతరమతముల వారితో కలసి సిక్కులుగూడ స్వరాజ్యము కొరకు పనిచేయవలెను.

౬. దొరతనము వారు భూమిశిస్తు రేట్లను సవరింపవలెను.

౭. అర్డినెన్సుల పరిపాలనము అక్రమము. క్రిమినలు లా అమెండుమెంటు చట్టముయొక్క సిద్ధాంతములు సరియైనవి కావు.

౮. సిక్కులందరును అస్పృశ్యతను రూపుమాపుకొనవలెను.

బొంబాయి ప్రతివ్యాపారపు చిక్కు

ఒహిమ్సా సత్యాగ్రహమునందు పాల్గొన్నందుకు అరెస్టు చేయబడిన నలుగురు ప్రతివర్తకులను విడిపించిననేగాని మేము ఎప్పటివలె వ్యాపారము సాగించుటకు యత్నింపమని యుండియు బ్రోకర్లను మొదట వ్యాపారము స్వేచ్ఛగా సాగుచుండిననేగాని అరెస్టయినవారిని విడిపించమని గవర్నమెంటువారును మీరు ముందు మీరు ముందని సమాధానమునకు భంగము కల్గించబోవుచుండగా గాంధిగారి సెక్రెటరీగారగు ప్యారీలాలుగారు వర్తకులను బ్రోకర్లను వ్యాపారమును ప్రారంభించుటకు ప్రోత్సాహపరచిరి. భారతీయ బ్రోకర్లకును యూరపియ బ్రోకర్లకును కుదిరిన సమాధానమందు చేర్చాలుపెట్టిన వారొకరు అరెస్టయిన నలుగురువర్తకుల విడుదల గావింపకపోయినను సమాధానము కుదిరినట్లు వెలిబుచ్చిరి. ఇట్లు వెలిబుచ్చగూడదని మొదట అందరును గుర్తింపవలసినదేయైనను యిప్పుడు వెలిబుచ్చిన వారు గొప్ప ఖలమునకు జెందిన పెద్దప్రతిష్ఠలుగలవారు. వారిపరువును గాపాడుటకైనను మీరు వ్యాపారమును వెంటనే ప్రారంభింపవలసినదని ప్యారీలాలుగారు నుపన్యసించినవెంటనే వ్యాపారము చురుకుగా సాగజొచ్చెను. ఇప్పుడు అరెస్టు చేయబడినవర్తకులు బ్రోకర్లును విడుదలగావింపబడినారు.

[illegible] ఖబరి [illegible]

గుమ్మలగూడెం

కొంతకాలము క్రిందట, ఖమ్మం తాలూకాలో జేరిన గుమ్మలగూడెము గ్రామములో పంచమజాతికి చేరిన [illegible] కోటిగాడు, [illegible] ముయిసడు, [illegible] చంద్రిగాడు అనువాం[illegible] తానిదున్న పోతును మందుపెట్టి చంపినారని, అందుకు పరిహారముగా, నాకు గ్రామ పట్వారీ [illegible] [illegible] క్రాయించుకొనెను. [illegible] సమాలున్నై కోర్టులో దావా చేయగా డిక్రీ యైనది.

ఇప్పుడు [illegible] పంచమలున్ను జిల్లాలో [illegible] అప్పీలుకు పోవ చున్నారు. క్రింది కోర్టువారి తీర్మానము వీరికి అసంతృప్తి యగుటకు యీక్రింది విషయములు కారణములట.

[illegible] ఇచ్చినట్లు [illegible] చెప్పుచున్నారు. [illegible] వ్యక్తిని [illegible] ఆవగా వారు యీసంఘటనలు [illegible] పోలీసువారితో చెప్పి తనను కొట్టించినప్పుడు భయపడి [illegible] [illegible] చెప్పు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లేకను [illegible] [illegible] ను పెట్టినని [illegible] [illegible] అంగుష్టములు పెట్టించుకొనినారనియు, [illegible] తర్వాత [illegible] పదిరూపాయలు చెల్లు వేసినారనియు, కోర్టు విచారణలో ఈశ్వరప్రగడ రంగారావుగారు, పాలడుగు వీరయ్య పటేలుగారు [illegible] [illegible] [illegible] కోర్టులో [illegible] సాక్ష్యము నిజము కానిదని, నిజముగా [illegible] [illegible] చెల్లింపబడలేదనియు [illegible] [illegible] [illegible] [illegible] ఆక్షేపణ చేయవలెనని యున్నారు. ([illegible])

[illegible]గుంట పల్లె

[illegible] [illegible] [illegible] గాయపడినారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వారు.

[illegible] ధ్వజము

[illegible] [illegible] [illegible] [illegible] గలవు. సంవత్సరమునకు ఒకసారి వచ్చు విజయదశమినాడు తప్ప [illegible] [illegible] [illegible] [illegible] లి [illegible] [illegible] [illegible] [illegible] మాత్రము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], రోతయును పుట్టును. ఇప్పుడు

[illegible] చలి [illegible] [illegible] సహించి [illegible] [illegible] చేయవలెను.

దేవాలయము

[illegible] [illegible] గట్టించిన దేవాలయము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేయించగలరు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దీపారాధన జేయుటకు [illegible] [illegible] [illegible].

[illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

(ఒక [illegible])

నిజాం రాష్ట్రాంధ్ర భట్టరాజ సంఘము

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] భట్టరాజు [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భట్టరాజుల [illegible] [illegible], శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] భట్ట [illegible].

కును [illegible] కలుగకుండు నీ సంఘ [illegible] కారణమని దలచుచుంటిని. నేడీ సంఘము కూడా [illegible] [illegible] [illegible] [illegible] దయతో [illegible] [illegible] [illegible] [illegible] నిజాం రాష్ట్రమందు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కావున ఆ చిరకాలములోనే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పగలను. [illegible]

ఒకరు

[illegible] [illegible] [illegible]

శ్రీయుత [illegible] కొండలరావు [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible]	[illegible]	రు.
	వేదముఖం	౫
..	[illegible]	౨
..	[illegible] (ధనపల్లి)	౨
..	[illegible]	౨
..	[illegible]	౧
..	[illegible]	౧
..	[illegible] (శ్రీనుపల్లి)	౧
..	[illegible]	౧
..	[illegible] (శ్రీనుపల్లి)	[illegible]
..	[illegible]	౧
..	[illegible]	[illegible]
..	[illegible]	౧
..	[illegible]	[illegible]
..	[illegible]	౧
..	[illegible] (శ్రీనుపల్లి)	౧
..	[illegible]	౧
..	[illegible]	౧
..	[illegible]	౧
..	[illegible]	౧
	([illegible])	——
	మొత్తము. రు	[illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

సు. ప్రతాపరెడ్డి

[illegible]

ప్రకటన

[illegible] [illegible] [illegible] [illegible] ౧౭వ సంవత్సరము [illegible] ౧వ తేది [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible].

ఖా రు దు బ్బ భి గు లు చ్చ కొ ష్ట ధ ఈ

మార్గము


EDSU Fabrics!

అనేక జనులవలె, నీవు వస్తువులను కొనునపుడు డబ్బును మిగిలించుకొనదలచితివేని, యెడ్సు వస్త్రముల వలని లాభమును పొందకొనకుము.

ఈ వస్త్రముల అంగడి పత్తరుగట్టి వద్ద అల్లాఉద్దీన్స బిల్డింగులో నున్నది. అక్కడ, నీ ఉపయోగమునకు అనుకూలించునట్టి, అనేకరకముల గుడ్డలున్నవి. క్రొత్తఛాయ కలిగి మనోహరములైన కోటుగుడ్డలును, సొగసుగానుండు షర్టుగుడ్డలును, చీరెలకుపయోగించు నీటైన వాయిలులును, మొదలైనవిగలవు. ఇవన్నియు ఇతరములైనగుడ్డలకంటె చాలా తక్కువ ధరకు దొరకుచున్నవి.

అదెందువల్లననగా ఈ సరకంతయు నేరుగా యంత్రశాలల నుండి నీకు చేరుచున్నది. నీవు మధ్యవర్తులంలాభమునకు యేమియు చెల్లించుటలేదు.

(క్రింద తెల్పియుండు ధరలు హాలీసిక్కా)




కోటు గుడ్డలు

అన్నిరకముల సరుకులు. చిట్టిపైనగుడ్డలు అనేకతరహాలుగానున్నవి. పలువిధముల రంగులుగలవి. అవి చక్కగా సరిపోవును. హాయి కలిగించును. ఉతికినను రంగుపోదు. ఇటువంటి కోటులనే ఇతరులు సాధారణముగా [illegible] అధికధరలకు అమ్ముచున్నారు. [illegible] యీకోటులు గజమునకు [illegible] నుండి యివ్వబడుచున్నది.

షర్టుగుడ్డలు


క్రొత్త రకముల లో అందమైన సరకు నీ కెటువంటిది కావలెనన్న అటువంటిది దొరకును. గజమునకు అ. 3 పై నుండి ఇటువంటివెల మరియెక్కడను దొరకదు.





పరుపు గుడ్డలు

సౌకర్యమైన రకము. గట్టిగా నుండును. [illegible] వెడల్పు, గజమునకు [illegible] నుండి [illegible] వెడల్పు గజమునకు [illegible] పై నుండి [illegible] వెడల్పు గజమునకు [illegible] నుండి



మధ్యాహ్నపు టీగుడ్డలు

అతిరమ్యమైన అల్లిక పట్టుటంచులుగలవి. ఒక్కొక్కటి [illegible] నుండి మాత్రమే. దానితో తులతూగు చేతిగుడ్డ డజను గజమునకు [illegible]

యెడ్సు వస్త్రముల తక్కువ వెలలవలన లాభమును పొందుడు

EDSU Fabrics

అల్లాఉద్దీన్స బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

E D. 15

జస్టిసు పక్షభేదము

—

ఈమధ్య శాసనసభయందు మంత్రివర్గమును యిచ్చిన జస్టిసు పక్షమునందు చీలికలేర్పడు పరిస్థితులు సంభవించెను. రాష్ట్ర శాత్యుల బ్రాహ్మణులు ఇప్పుడు ప్రధానమంత్రిగా నున్న మునిస్వామి నాయుడుగారిని పక్షనాయకునిగా ఒప్పుకొనుట కనుమతింపలేదు. ఆంధ్రులు ఆరవవారి మనఃప్రియుడైన రాజ మగారిని నాయకుని గావించుకొనుటకును ఒప్పలేదు. ఈ సందర్భమున బొబ్బిలిరాజాగారు నాయకత్వమునకు యత్నించుట సంభవించెను. బొబ్బిలి రాజాగారు జమీందార్ల వర్గమునకు చేరిన వాడగుటచే రైతులుగానుండువారు వారిని నాయకునిగా జేసికొనుటకు ఇష్టపడుట లేదు. ఈవివాదముల నన్నింటిని పరిష్కరింప నుద్దేశ్యముతో కొద్దిరోజులక్రిందట తంజావూరు నందు ఒకసభ జరుపుటకు యత్నముచేయ బడెను. అయితే సభజరుగ కలసిన తేదినాడు ఆంధ్ర దేశములో వివిధభాగ ములనుండి డెలిగేట్లుగా వచ్చిన కొందరికి ఆహ్వాన సంఘము వారు లోపలికి పోవుటకు టిక్కెట్లు ఇవ్వలేదు. కిన్నులై అసేకులు లోపల ప్రవేశించి గోల చేసిరి. రాజుగారు బొబ్బిలి రాజాగారు ఉపన్యాసవేదిక నెక్కినప్పుడు పెద్దకేకలును జాల్లురుపుటయును కూడ సంభవించెను. కొందరుదారు చెప్పలి పోయలిచ్చిరి. మునిస్వామి నాయుడు తేమను నాయకుడుగా నుండెదనని ... మిగిలియుండినవారు ... తరువాత మునిస్వామినాయుడు వచ్చి మాట్లాడ ... గొరవమిచ్చుట కష్టమయ్యెను. ... రాజుగారును మునిస్వామి నాయుడుగారును మరరానున వచ్చి ఒకరితో ... జస్టిసు పక విషయమై మాట్లాడుటకు వెళ్లిరి. అక్కడ మాట్లాడిరచ్చిన తీరువా తో ... ఇందువలననే ... లెలియుచున్నది.

—

ఉప్పర్లపల్లి శాసనము

—

[విద్వాన్ కంభంపాటి అప్పన్నశాస్త్రి
ట్ర. చా. వ. మండలి, ఓరుగల్లు]

నాల్గుంకటి వ్యాసములో ఉప్పర్లపల్లి శాసనము నుగురించి ... యిప్పుడు ... శాసనమునందలి భాష తెలుగై యుండుటచే ... శాసనము ... నాయుడు ... శకసంవత్సరము ... రాజనాయకుడు బ్రాహ్మణము ...

శాసన సారాంశము

రాజనాయకుడు కాకతీయ సామ్రాజ్యమును విస్తరింప చేయువాడై గంజాంజిల్లా ... ఉదయగిరి ... పడిరాయి ... హుస్సేన్ ... వృత్తి ... గణపతిదేవుని ... ఆలయములు కట్టి, శివాలయములు కట్టి ... నిచ్చిన వృత్తులను వానివివరములును నీయున్నది.

ఇందలి భాషావిషయము

శాసనమంతయు గద్య పద్యాత్మకమై యున్నది. ఒక ఉత్పలమాల, ఒక మత్తేభము ఏడుకంద పద్యములును గలవు. వచనభాగము చాలకవరకు గ్రాంధికము చివరభాగమును గ్రామ్యము. అనగా అప్పటివారికి భాషపద్యములలో వాడుచున్న వేయ ... వాడుకకు వచ్చినవి ... శాసనములలో వాడుచున్నవి ... కావలెను? శాలివాహన గ్రంధములు ... శాసనములలో వచనములు వాడుచుండ్లు వాడుకభాష నుపయోగించుచుండినను ఈశాసన కవికలక్షణమైన భాషను వాడియున్నాడు. అయిన నిందు కొన్నివ్యాకరణ దోషములు లేకపోలేదు. అవిశాసనములు ... ఉదా:— ...

(౧) ... అగుటకు ...

(౨) ... అనుటకు ... అనియుండగలను.

ఆశాసనము ... పద్యము ... పాఠకుల ... లిఖించుచున్నాను.

ఉ॥ శ్రీమదనూనదానజల • సేవనుబొయక ప్రేమయుపట్టిద
స్తోమనినాదముప్పగుచు • నూరెలనెప్పుడు ప్రస్తుతించుచు
ద్దామరకోటికి స్వరము • డెన గణేశుండు సుప్రసిద్ధిం
గామసమానమూర్తియగు • కాటయకేవ్రుత మిష్టసంపదల్॥

మ॥ ప్రతిపక్షక్షితి పాల కుంజర
మదప్రారంభిసం గంభము
ద్ధత భోహాఫ హింస ప్రచండ
నఖతో ద్యఖడ్గ ధారానఖా
హతిభేదించిన భర్గగర్వ
బలకోర్యస్ఫూర్తింగంగిన వా
క్యాప్తై సద్వృత్తి వృత్తి వాల్చి
వెలసెను రేచర్ల ప్రసాదిలక॥

క॥ హరిశ్చంద్రు బాహ్యంగ కరి
కరమూర్తి ప్రియామాయుండు • గమలాప్తసుభా
స్వరుండు దయాంగాదుచుండెదు
గసుణాకర పుణ్యాత్మాదవము • గాటయండ్రీలింగ॥

గద్య

స్వస్తిశ్రీ పదదాదివార పవిత్రతమ హోతలంబున సకలజన వినుతంబగు నాంధ్రదేశంబునకు విభూషణంబైన యశు ... నిజరాజధానిగా నొప్పుచుండ కాకతిపుర ... రాజు ... విజయలక్ష్మీ నివాసుండును ... సకల జన బో రంజనుండును ... విభవ ... మండును ...

షరా. — ... ఒక్కొక్కపదము ...

చారిత్రక విషయము

శాసన కాలము శకి ॥ ౧౨౦౫ ... శాసన కాలము ... కాకతీయుల ... గణపతిదేవుని ... రుద్రమదేవి ... ఈ శాసనము ... వెలయింపబడినది. అనగా రాజనాయకుడు ... ప్రతాపరుద్రుని ... శాసనము ... ఈ శాసనమునందు ... తెలుపబడెను ... పారిపుర ... తెలియచేసిరి.

శాలీపురాక న్యాయముగాన శాసనవిషములిటులుండగా మర్యాదయయున్నాను. ఈ శాసనముల గురించి వ్రాయవలసిన విషయము లింకను కొన్నిదాగా కలవు.

—

స్వరాజ్యాందోళనపరిస్థితులు

సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారి యింటిని పికెటింగుచేసి అరెస్టయిన ౧౭ మందిని బొంబాయినుండి వెళలగొట్టుటకు పోలీసుకమీషనరు ఆజ్ఞచేసెను. వారింకను నిర్బంధితులైయున్నారు.

అక్టోబరు ౧౦వ తేదినాడు కలకత్తాలో ఒక బాంబుకనిపించెను. పదియిండ్లు ఆసందర్భమున సోదా చేయబడెను. ౧౭వ తేదీవరకు మొత్తము ౧౦ మంది బెంగాలీయువకులు అరెస్టుచేయబడిరి.

బెంగాలు ఆర్డినెన్సు ననుసరించి నిర్మలకుమార్ సేనఅను విద్యార్థియును దినేశచంద్రసాహాఅను నతడును అరెస్టుచేయబడిరి.

సత్యాగ్రహులు అక్రమసంఘమని చాటించిన ఉత్తర కలకత్తా సంఘమునకు చెందిన ఎనిమిదవ వాలంటీర్లు కలకత్తాలో ౧౭వ తేదిన ఊరేగింపు జరుపుచుండగా వారిలో ఇరుగురు అరెస్టుచేయబడిరి. కలకత్తారాజధాని మేజిస్ట్రేటు ఊరేగింపు జరిగిన నేరమునకు ౯ మందికి ౬ నెలలు కఠినశిక్ష విధించెను. మరి ఇరుగురు కౌప్పటీలో ఊరేగింపు జరిగినందులకు శిక్ష విధింపబడిరి.

బొంబాయిలో బి. యస్. శెవాడేకరు మొదలగు ౧౫ గురు వక్తలకు శాసనోల్లంఘనమును ప్రోత్సహించినందులకు శిక్షనుపట్టముక్రింద ... మీరు చెప్పుమని ... నోటీసులిచ్చినారు.

౧౫వ తేదినాడు బొంబాయిలో ... విదేశవస్త్రముల దుకాణముల ఎదుట పికెటింగుచేసిన వాలంటీర్లను పోలీసువారు అరెస్టుచేసి వారి వాలంటీరు బట్టలను తీసికొనివదలివేసిరి.

అహోర్ లో ఇంగ్లీషువారుండు ... కాంగ్రెసువాలంటీర్లకు ... జరిగినను ... వారముల శిక్షయున్ను విధింపబడెను.

పెద్దరోగముతో బాధపడుచున్న ... డాక్టరు చోటూరాంగిద్వానిగారు బొంబాయి ... చికిత్సపొందుచున్నారు.

౧౫వ తేదినాడు నాగపురములో కాంగ్రెసు ప్రధానకార్యాలయమును పోలీసువారు సోదాచేసి పోలీసువారు అక్కడదొరకిన ౧,౫౦౦ కాంగ్రెసు బులెటిను ప్రతులను తీసికొనిపోయిరి.

౧౫వ తేదిన కలకత్తాలో స్పెషలు పోలీసు వారు ఒకయింటిని సోదాచేసి నిషిద్ధకరపత్రములను ౪౦౦ టిని స్వాధీనపరచుకొని ౭ మంది కాంగ్రెసువాలంటీర్లను అరెస్టుచేసిరి.

మైసూరు ప్రజాప్రతినిధిసభ

అక్టోబరు ౧౫ వ తేదినాడు మైసూరు ప్రజా ప్రతినిధి సభ జగన్మోహన రాజ భవనమందు సరిగా ౧౨ గంటలకు సమావేశమయ్యెను. సర్. మిర్జా ఎం. ఇస్మాయిల్ గారు సభకు రాజాలవంటన హాజరైనందున ప్రభుత్వద్వితీయ సభ్యుడగు కె. మాధవరావుగారు అధ్యక్షతవహించిరి. ఎప్పటివలె ప్రేక్షకులు క్రిక్కిరిసియుండిరి. ప్రథమమున ప్రశ్నోత్తరములు జరిగెను.

శ్రీ శేషగయ జమాన సిద్ధప్పగారడిగిన ప్రశ్నలు చేయబడిన యుత్తరములలో యీక్రిందివిషయములుండెను. తుముకూరు పురపాలకసంఘములో ఒకవందరూపాయలు దుర్వ్యయము చేయబడెను. ఆద్రవ్యము అధ్యక్షుల వశమందుండెను. సదరు మునిసిపాలిటీలో కౌంసిలరీ యుద్యోగిగానున్న హెచ్. నారాయణరావు యిందుకు బాధ్యుడనియు, వివరములకై పురపాలకసంఘమువారు విచారించి నివేదనచేయ వలసినదనియు ప్రభుత్వపు జనరల్ కార్యదర్శిగారు జవాబిచ్చిరి. శ్రీ ఎస్. చెన్నప్పగారడిగిన యనుబంధప్రశ్నకు జనరల్ కార్యదర్శిగారు పై నారాయణరావుకు ౫ రూపాయల జరిమానా రెండునెలల సస్పెండుశిక్షయు ఒసగబడెనని తెల్పెను.

తర్వాత ఎం. వి. కల్లప్పగౌడ గారడిగినప్రశ్నలకు ప్రధానకార్యదర్శి ఉత్తరమిచ్చుచు రిట్రెంచిమెంటువిధానము ననుసరించి ౩౦౫ మంది ఉద్యోగములనుండి తొలగింపబడిరనియు అందులో ౭౭ గురు రెండుసంవత్సరముల పర్యంతము మున్న మిగిలినవారు అంతకంటె పైగాయున్న పనిచేసియుండిరనియు ౩౦౫ మందిలో ౧౭౪ మంది బ్రాహ్మణులున్నారనియు తెల్పెను.

తరువాత కె. వి. వీరణ్ణగారు కృష్ణరాజసాగరము కాలువల కింద భూమిమీద పోవుబండ్లపై విధింపబడుచున్న పన్నులు ఎక్కువగానున్నందున తగ్గింపవలెనని తమప్రాంతవాసుల కోరికను ప్రతిపాదించిరి. ప్రభుత్వ ప్రధానయింజనీరుగారు అవంతెనపై బండ్లుపోవుటకు సహాయముచేయువారి కిష్టములేనందున పన్నులు వేయబడెననియు తగినపరిహారమును శీఘ్రములో యిచ్చెదమనియు చెప్పిరి.

ఫలహారానంతరము వీరణ్ణగారు ఇర్విన్ కెనాల్ పరిసరములో గ్రామసాయకారులకు హెచ్చు నొక్కిన్నముల నోసగుటకు ఒకకమిటీని స్థాపింపవలెననిరి. తగినసంహారము లివ్వబడునని ప్రభుత్వమునుండి జవాబువచ్చెను.

హొసకొప్ప కృష్ణారావుగారు కొన్ని తాలూకాలలో రీసర్వే పద్ధతులపరిణామమువల్ల బీదరైతులపై అనవసరముగు పన్నులు పడినవని చెప్పిరి. ప్రభుత్వ ద్వితీయసభ్యుడు సమగ్రముగా పరిశీలించి తగినపరిహారము లివ్వబడుననిరి.

మైసూరు సంస్థానమందుండు యొక్కకరిబహిరానమును పరిశీలించి మైసూరు ప్రజా ప్రతినిధిసభ కెన్నుకొనవలసిన సభ్యులసంఖ్యను అధికముచేయుటకై గత సమావేశమందు స్థాపింపబడిన పరిశీలనాసంఘ మిచ్చిన రిపోర్టు జనాబా ప్రాతినిధ్యపద్ధతిపై పేర్కొని చర్చజరిగెను. ప్రభుత్వపక్షమున శిక్షణ శాఖాధికారిగారు ప్రసంగించుచు ఈవిధానము అల్పసంఖ్యాకపక్షములకుకూడ తగినంతమంది ప్రతినిధుల నెన్నుకొనుటకు అవకాశమొసగుటకై యుద్దేశింపబడినదనిరి. బాధ్యతాయుత ప్రభుత్వములేనప్పుడును ప్రజల స్వాతంత్ర్యమునకై పాటుపడగల రాజకీయపక్షములు లేనపుడును పైపద్ధతిని ప్రవేశపెట్టుటవలన మతభేదము లుదయించుటతప్ప లాభమేమియులేనందున అపద్ధతి పనికిరాదని చెప్పుచు, శ్రీ. వి. వెంకటప్పగారు అడ్జర్న్మెంటు తీర్మానము నుపపాదించెను. కొంతకాలము చర్చజరిగినతరువాత ఆ తీర్మానముతో సభ ఆపబడెను.

లాంకషైరు తగాదా

లండను, అక్టోబరు ౧౬:—

సమాధానము కుదరనిచో సమ్మెచేసెదమని సర్కారుపక్షమున నష్టములు చెప్పుచున్న కర్మాగారముల యజమానులకు మరియు ఉద్యోగులకు మధ్య సంధి చేయుటకు ప్రయత్నము చేయుచున్నారు.

అనివార్యము లోపల సమాధానము కుదరనిచో, మిల్లులయందు సమ్మెకలుగును. ఇప్పుడు రెండుపక్షముల వారికి నివేదనము చేసి, రెండు సంఘముల వారు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రభుత్వమువారు మధ్యవర్తులై పరిష్కారమును కోరగా, అంగీకరించిరి.

నిష్కాసనము

బౌద్ధసన్యాసివేషమునగూఢచారికి

బ్రస్సెల్సు, అక్టో ౧౬:—

మునుపు బ్రిటిషుపార్లమెంటునందు సభ్యుడుగానుండి జర్మనిలో వేగుగా నియమింపబడిన శ్రీ ట్రిబిట్ష్-లింకన్ అనువాడు చైనానుండి బౌద్ధయతివేషముతో యిచటికి వచ్చినాడు.

బెల్జియము అధికారులు త్వరలో అతనిని గుర్తుపట్టి బెల్జియమునుండి పూర్తిగా తరుమగొట్టినారు.

అటావాఒడంబడికపై చర్చలు

బ్రిటిషుపార్లమెంటు

బ్రిటిషుపార్లమెంటులో అట్టావా ఒడంబడికపై చర్చ జరిగెను. కన్సర్వేటివ్‌పక్షసులు ఒడంబడిక కనుకూలముగా మాట్లాడిరి. సైమనుగారి నాయకత్వమున నుండువారు తప్ప తక్కిన లిబరలుపక్షసులను మెక్డొనల్డు ననుసరించువారు తప్ప తక్కిన లేబరుపక్షసులును ప్రతికూలముగా వాదించిరి.

అటావా ఒడంబడికలవలన సామ్రాజ్యమునందలి దేశములలో సంపద అధికమగుననెడి ప్రపంచమున మరల అనుకూలమగు ఆర్థికస్థితిని కలుగజేసినవారమగుదుము. కెనడాకును అమెరికాకును, ఐర్లండుకును జర్మను దక్షిణాఫ్రికాకును ఆర్థికసంబంధములగు ఒడంబడికలు జరుగనుండెను. అదిమహోపప్రవర్తనమగు విషయమని నిశ్చయింపబడెను. ఇపుడు అటావాలో ఒడంబడికలు జరుగుటచే యీ ఉపప్రకరణము తొలగినది. పరస్పర వ్యాపార వృద్ధికరముగుటవలన సామ్రాజ్యమున కధిక లాభము కలుగునని అందరును గ్రహించిరి. జర్మని యొడంబడికను సవరించుటకు దక్షిణాఫ్రికావారు ప్రయత్నించుచున్నారు. అరసెన్ను వారుములును లాంబసీర్ను సాగించుటకు సమ్మతించిరి.

„వెనుక జర్మనీకిని దక్షిణాఫ్రికావారికిని జరిగిన ఒడంబడిక ననుసరించి ఆఫ్రికావారు బ్రిటిషువారికి ప్రాముఖ్యమును జర్మనివారికనే నియ్యవలసియున్నది కాని యీ ఒడంబడికను సవరించుటను దక్షిణాఫ్రికావారిపుడు ప్రయత్నించుచున్నారు” అని చెంబర్లేనుగారు నుడివిరి.

„అటావాసభకు వెళ్లిన భారతీయులు భారతవర్షపుల ప్రతినిధులుగారు అటావా ఒడంబడికలనుగూర్చి భారతీయుల అభిప్రాయముల నెవరును అడుగలేదు. అటావాసభకు తీసికొనిపెళ్లబడినవారు నిజమైన ప్రతినిధులుగాకుండిరి. ఇండియాలో అనేక వర్తకసంఘములవారు నాయకులెంతో వార్తలను పంపిరి. కావున యీ ఒడంబడికలను యిండియాలో రావాదించుటకు సమ్మతమునాకులేదు. ఇట్టి ఒడంబడికలను చేయుటకు బ్రిటిషు ప్రజలు భారతవమున కధికారమునిచ్చియుండలేదు.”

„అట్టావా ఒడంబడికలవలన వర్తకమునకు ఒకదమ్మిడీకూడ లాభముండదు, ఒకచోటనున్న వర్తకము ఇంకొకచోటునకు మారును. కెనడా ఆస్ట్రేలియా సాధనసంపదను పెంపొందజేయుటకు అట్టావాలో ఏమియు ఆలోచించలేదు. వలసనమస్యయంతయు మూలకు త్రోసివేయబడెను. దానికొత్తుకొనలేదు. ఏవోకొన్ని స్వల్పమగునూచనలు చేయబడెను ఇదివరకు ఈవిధానమును మెక్డొనల్డుగారు పెక్కుసారులు ఖండించిరి. అట్లుండియు యిపుడాయన దీనిని సమర్థించుట ఆశ్చర్యముగనున్నది. అటావా ఒడంబడికలవలన అంతర్జాతీయ సహకారముపై నాశ అంతరించెను” అని లాన్సుబరీగారు చెంబర్లేనుగారిని ఖండించిరి.

„మనకు సామ్రాజ్య సహకారముకంటె అంతర్జాతీయ సహకారము ఖ్యాతరము అటావా ఒడంబడికవలన తక్కిన దేశములవారికిని బ్రిటిషువారికిని క్రమముగా విరోధములు ప్రబలుకొగలవు.” అని సర్ హెర్బర్టు సేమ్యుయలుగారు నుడివిరి.

౨౦వ తేదినాడు ఓటుగ్రహింపబడెను ౪౨౯ మంది అనుకూలురును ౭౮ మంది ప్రతికూలురును అయిరి. ఇట్లు అటావాఒడంబడికలు మొత్తముగా వామోదింపబడెను.

ప్రకటన

తుప్పరిచంద్రయ్య మరియు కట్టెపోచయ్య వీరిద్దరును రాజబాబులబ్రాసి యొక బహిష్కార ప్రకటనమీద అంగుష్టము పెట్టమని నావద్దకి ౧౫-౧౦-౩౨ నాడుబ్రాసి పంపించియుండెను. నేను అటుజాబుగాని నోటీసుగాని జవాబు యివ్వలేను. మరియు ప్రాతిపూర్వకముగా నేవిధమైన కాయిదమునైనను అచ్చువేయుటకు యివ్వలేను ఇటీవల భాగ్యనగర పేపర్లలో యొకనోటీసు „ఆదిహిందూ గ్రామసభ హైదరుగూడెము క్రొత్త బస్తీ పరిష్కారమునకు బహిష్కారము” అనుపేరుతో ఒకనోటీసు నాపేరుతో ముద్రించి అందరికి పంచిపెట్టుచున్నారని నాకు సంగతి తెలిసినది. కావున పైనోటీసులోని మద్దిసాల శివరాజు నగరాలకును ఇతర సులభులందరికిని ఇరుగుపొరుగుగ తెలియజేయడమేమనగా, పై నోటీసుతో నాకేమాత్రము సంబంధము లేదు. అది నా అనుమతిలేనిది నాకు తెలుపకుండనె అచ్చువేసుకొను నటువంటిదని మనవి చేసుకొనుచున్నాను.

ఇట్లు

మన్న రాగవమ్మ కులనాయకురాలు

౨౧ ౧౦ ౧౯౩౨ (హైదరుగూడ కొ॥ బ॥)

R[illegible] 5 RegNo.M.2185

STAMP

Printed and published by G. Rama Krishna Reddy at the Golkonda power Press, Hyderabad and K. Balakrishna Reddy.